పెన్ పవర్
ప్రకాశం

# 28న విభిన్న ప్రతిభావంతులకు మెడికల్ క్యాంపు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 25**

విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత ఉపకరణాల కోసం అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 28న మెడికల్ క్యాంప్ జరుగుతుందని స్థానిక ఎంఈఓలు ఎం. నాగకుమార శర్మ, కె. సుబ్బారెడ్డిలు సోమవారం తెలిపారు. స్థానిక ఎంఈఓ కార్యాలయ ఆవరణంలో జరిగే ఈ క్యాంపుకు నియోజకవర్గంలోని ఐదు మండలాలలోని 6 నుంచి 17 సంవత్సరాలలోపు దివ్యాంగ విద్యార్థులు అర్హులని, వీరిని ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షించి ఉపకరణాలకు సిఫారసు చేస్తారని తెలిపారు. వినికిడి యంత్రం, వీల్ చైర్, సీపీ చైర్, రొలేటర్స్, ఎంఆర్ కిట్, బ్రెయిలీ కిట్ మొదలైన ఉపకరణాలు అందజేస్తారని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, యూడీఐడి గుర్తింపు కార్డు తీసుకొని క్యాంపుకు హాజరు కావాలన్నారు. శిభిరంలో గుర్తించిన విద్యార్థులకు అలింకో ద్వారా త్వరలో ఉపకరణాలు ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.




# తహశీల్దార్ ఎక్కడ..?

**చుట్టం చూపు గా వస్తున్న తహసిల్దార్**
**వారానికి రెండు రోజులే... డ్యూటీ**
**సమయపాలన పాటించని అధికారులు, సిబ్బంది**
**చెప్పులు అరిగేలా కార్యాలయం**
**చుట్టూ తిరుగుతూన్నా... ప్రజలు**
**కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ**

**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 25**

రైతుల సమస్యలే ప్రధాన అజెండాగా పుల్లల చెరువు పర్మినెంట్ గా వచ్చిన తహసిల్దార్ ఇన్‌చార్జిలాగే వ్యవహరిస్తున్నా తీరు పై మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెలలు కాలంగా కార్యాలయం చుట్టూ తిరగడం తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ రైతన్నలు గగ్గోలు పెడుతున్నారు.అన్నదాత సుఖీభవ నగదు రైతుల ఖాతాల్లో జమకాక పోవడంతో తహశీల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన తమ గోడు పంటించుకునే నాధుడే లేదని రైతులు వాపోతున్నారు.పుల్లల చెరువు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పుల్లల చెరువు మండల కేంద్రములో తహశిల్దార్ కార్యాలయాన్ని తహశిల్దార్ చుట్టం చూపుగా చూసి వెళ్తున్నాడని ఆరోపణలు ప్రజల నుండీ గట్టిగానే వినపడుతున్నాయి.తన అత్తగారింటికి వచ్చి వెళుతున్నట్లు వెళు తున్నాడని, పదవీ బాధ్యతలు చేపట్టిన రెండు,మూడు నెలల నుండి వారానికి రెండు లేక మూడు రోజులే వచ్చీ వెళ్తున్నాడనీ ఆరోపణలు లేకపోలేదు.ఏవైనా సర్టిఫికెట్లు కోసం వారం రోజులుగా చెప్పులు అరిగేలా ఆఫీస్ చుట్టూ తిరగాల్సి వస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడొస్తాడో ఎప్పుడు వెళ్తాడో తెలియదని కనీస సమాచారం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారి రెగ్యులర్ గా కార్యాలయానికి రాక పోవటంతో కింద స్థాయి అధికారులు గత కొన్ని రోజులుగా సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు లేకపోలేదు.దీంతో పని నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతిరోజు మండలంలోని పలు గ్రామాల ప్రజలు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి వస్తుంటారు. అన్నదాత సుఖీభవ సంబంధించిన నగదు జమ కాలేదని కొందరు రైతన్నలు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.ప్రజలు భూ సంబంధిత, పలు సర్టిఫికెట్ల జారీ తదితర విషయాల గురించి కార్యాలయ సిబ్బందిని అడిగితే చెప్పకపోగా.. దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదేమిటని సిబ్బందిని నిలదీస్తే మీ దిక్కున్న చోట చెప్పుకొమ్మని తెగేసి చెబుతున్నారని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

**తిప్పలు తప్పాలంటే త్రిపురాంతకం వెళ్లాల్సిందే**

పుల్లల చెరువు మండలానికి పర్మినెంట్ గా వచ్చిన తహశీల్దార్ పుల్లల చెరువు రాకుండా ఇన్చార్జి గా ఉన్న త్రిపురాంతకం మండలంలో పర్మినెంట్ గా ఉంటూ పుల్లల చెరువు అధికారులను త్రిపురాంతకం పిలిపించుకొని ఫైళ్ళ పై సంతకాలు చేసి పంపిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. కార్యాలయ సిబ్బంది పనితీరుపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**కొరవడిన పర్యవేక్షణ**

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కార్యాలయ అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని, దురుసుగా ప్రవర్తిస్తున్న కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

## ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 25:**

కందుకూరు నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువకులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో ఈనెల 29వ తేదీన ఉదయం 9 గంటలకు టి.ఆర్.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జరుగు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు. ఇమ్రాజ్.. 9848050543 బాలశ్రీ...6301543185.

# మట్టి గణపతే... మహాగణపతి...

# మట్టితోనే మనుగడ...

**వినాయక చవితి కి భారీ సన్నాహాలు**
**విగ్రహాల తయారీలో నిమగ్నమైన నిర్వహకులు**
**మట్టి విగ్రహాలే మేలుంటున్న మేధావులు**
**జోరుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు తయారీ**

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 25**

వినాయక చవితి ఉత్సవాలు సమీపిస్తుండడంతో మట్టి ప్రతిములపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గత కొంత కాలంగా పిఓపి విగ్రహాల వాడకం ఎక్కువగా ఉండడం పర్యావరణానికి ముప్పు వాటిల్లితుండడంతో పర్యావరణ ప్రేమికులు మట్టి ప్రతిమలే మేలంటూ విస్తృత ప్రచారం చేస్తు న్నారు. దీంతో కొంత మార్పు కనిపిస్తుండడంతో ఏళ్ల తరబడి మట్టి విగ్రహాల తయారీలోనే ఉండిపోయిన కళాకారులకు ప్రోత్సాహం పెరుగుతుంది. ఈ కోవలోనే కందుకూరులో కూడా మట్టి ప్రతిమలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది పట్టణానికి చెందిన చీదెళ్ళ వేణుగోపాల్ మట్టి విగ్రహాలను ఉచితంగా భక్తులకు అందజేస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ తనవంతు తన కృషి చేస్తున్నారు. మంగళవారం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని చందమామ డెయిరీ వద్ద భక్తులకు మట్టి ప్రతిమలను ఉచితంగా అందజేయనున్నట్లు వేణుగోపాల్ తెలిపారు. అలాగే అనేకమంది పట్టణంలో మట్టి విగ్రహాల వైపు మొగ్గు చూపుతున్నారు.

**పర్యావరణ పరిరక్షణకు తనవంతు కృషి....**

విగ్రహాలు తయారు చేయడం కష్టంతో కూడుకున్న పని కాబట్టి చిన్న చిన్న మట్టి ప్రతిమలను సుమారు 5,000 గణపతి మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. వినాయక చవితి వస్తుందంటే వ్యాపార, పారిశ్రామికవేత్తలు వారి షాపుల్లో భారీ ఏర్పాట్లు చేసుకుంటారు. వినాయకుని ప్రతిమలు ఏర్పాటు చేసి, పూజలు చేయడం ఆనవాయితీ.






అలయాలతో పాటు, అన్ని ఇళ్లల్లో, వ్యాపార సంస్థల్లో గణపతి విగ్రహాలు ఏర్పాటు చేస్తారు. ఈ నేపథ్యంలోనే విగ్రహాల తయారీలో ఆయా వ్యాపారులు బిజీగా ఉన్నారు. రాజస్థాన్ నుంచి వచ్చిన ఓ కుటుంబబం కందుకూరు పట్టణంలో శిబిరాలు ఏర్పాటు చేసుకుని ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలను తయారు చేస్తున్నారు. కావున మట్టితోనే మనుగడని పర్యావరణ ప్రేమికులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం కూడా భక్తులకు మట్టి ప్రతిమనే మేలని విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని వారు కోరుతున్నారు. జపిఓపి తో పొంచిఉన్న ముప్పుజ... పిఓపి విగ్రహాలతో పర్యావరణానికి తీరని ముప్పు వాటిల్లుతుందంటూ పర్యావరణ ప్రేమికులు చెబుతున్నారు. ఇవి భూమిలో త్వరగా కరగక, కాలుష్యాన్ని కారణమై ప్రాణవాయువు స్థాయి తగ్గిస్తుందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. పిఓపి విగ్రహాలు నీటిలో కరగకపోవడంతో నీటి నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పీఓపీ విగ్రహాలను వదిలి మట్టిప్రతిమల వైపు మొగ్గు చూపాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. జ9 సంవత్సరాల నుండి ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీజ.... చీదెళ్ల వేణుగోపాల్ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కందుకూరు డివిజన్ వారి ఆధ్వర్యంలో గత 9 సంవత్సరాల నుండి పర్యావరణ మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం మట్టి గణపతి మహా గణపతి అనే నినాదంతో ముందుకు వెళుతూ ఎంతోమందిలో చైతన్యాన్ని తీసుకువచ్చాం అని వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ఇలా సేవ చేయటం మాకు ఆనందంగా ఉంది అని మా మిత్రుల సహకారంతో, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నాము అని ఈ ఏడాది కూడా మంగళవారం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని చందమామ డైరీ వద్ద ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరం వాతావరణాన్ని కలుషితం చేసే రంగులు, కెమికల్స్ ప్లాస్టర్ అఫ్ ప్యారిస్ ఇవేమీ వాడకుండా సహజసిద్ధంగా లభించే మట్టితో చేసే నాయక ప్రతిమలు వాడాలని కోరుకుంటున్నాము అని వేణుగోపాల్ పేర్కొన్నారు.

## ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రియాజును అభినందించిన ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 25**

ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా జనసేన నాయకులు షేక్ రియాజ్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గోన్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నూతన పదవి భాధ్యతలు చేపట్టిన రియాజ్ ను పుష్పగుచ్ఛం తో కలిసి ఆలింగనం చేసుకొని అభినందించారు. చేపట్టిన పదవికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. ఆదివారం నాడు ఒంగోలులో జరిగిన పార్లమెంటు విస్తృత స్థాయి సమామావేశంలో పార్లమెంట్ కమిటీ అనుబంధ కమిటిసాధికార కమిటీ ప్రతిపాదనల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిచారు. ఈసందర్బంగా పలువురు మంత్రులను కలిసి గిద్దలూరు అబివృద్ధి పై వినతులు సమర్పించారు.

## స్వమిత్వ సర్వే కార్యక్రమంను పరిశీలించిన డిఎల్పిఓ శ్రీనివాసులు రెడ్డి





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 25**

మండలంలోని వెంగనగుంట పంచాయితీలో జరుగుతున్న స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని సోమవారం మండల స్పెషల్ ఆఫీసర్ డిఎల్పిఓ మరియు డి ఎల్ డి ఓ శ్రీనివాసులు రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వమిత్వ సర్వే కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఈ సర్వే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. స్వమిత్వ సర్వే వల్ల గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉండవని, ఎవరి ఆస్తి వారికే దక్కుతుందని ఈ సర్వే గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. సర్వే పూర్తి అయిన తర్వాత ప్రతి ఒక్కరికి ప్రాపర్టీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ స్వమిత్వ సర్వే కార్యక్రమం పూర్తయ్యేందుకు గ్రామస్తులు సహకరించాలన్నారు అనంతరం గ్రామస్తులతో కలిసి సర్వే మ్యాప్ ను పరిశీలించారు. స్వమిత్ర పథకం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు అనంతరం చింతపూడు గ్రామంలో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ కాలువలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో వెంగనగుంట సర్పంచ్ మద్దిశెట్టి శైలజ నరసింహ, డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రైనేజి వ్యవస్థను మెరుగు పర్చాలి

# అదే మనప్రధాన లక్ష్యం

### మున్సిపల్ కమిషనర్ రమణ బాబు







**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 25**

పట్టణంలో డ్రైనేజి వ్యవస్థను మెరుగు పర్చుకొని సుందర పట్టణంగా తీర్చిదిద్దుకుందామని గిద్దలూరు మున్సిపాలిటీ కమీషనర్ ఈ వి రమణ బాబు పేర్కొన్నారు. సైడ్ కాలువల్లో మురుగునీరు నిల్వలేకుండా వాటంతట అవే శుభ్రంగా పారిపోయి రోడ్లపై మురుగు లెలుండాచేయటమే ప్రధాన లక్ష్యం అన్నారు. కమీషనర్ రమణ బాబు సోమవారం నాడు పట్టణంలోని గణేశ నగర్, చిన్నమార్కెట్ నుండి పెద్ద పోస్టాఫీస్ , వీధుల్లో పర్యటించి డ్రైన్ నిర్మాణం గూర్చి పలువురితో చర్చించారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రధానంగా డ్రైన్ నిర్మాణం , వాటినిర్వహన మురుగునీరు సులువుగా పారిపోయే విధానంపై ఆరాతీశారు. పట్టణంలోని వీధుల్లో గల డ్రైనేజి వ్యవస్థ ను ప్రజలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైడ్ కాలువల్లో చెత్తాచెదారం , ఇంటిలో ఉత్పత్తి అయ్యే చెత్తను గృహిణీలు చెత్త సేకరించే కార్మికుడు మీఇంటి ముందుకు వచ్చినప్పుడు తడి పొడి చెత్తగా వేరు వేరుగా అందించాలని , అలాకాకుండా సైడ్ కాలువల్లో వేయటం వలన కాలువల్లో పూడిక చేరి వర్షపునీరు పారిపోక రోడ్లపైకి మురికి నీరు చేరుతుందన్నారు. ఫలితంగా సైడ్ కాలువల నిర్మాణం ఫలితం దక్కదన్నారు. కాకుండా వ్యాపారస్తులు కొందరు చివర్లో షాపు మూస్తూ ఉదయం నుంచి ఉత్పత్తి అయిన చెత్తను సైడ్ కాలువల్లో వేసి సైగ్గా వెళ్తారని, ఫలితంగా కాలువల్లో ని చెత్త తిలగించటం కార్మికులకు కష్టతరం అవుతుందన్నారు. మరి కొందరు ఇండ్ల నిర్మాణాలు చేస్తున్న సమయంలో ఇసుక , కంకర , మట్టి వంటివ్యర్థాలను సైడ్ కాలువల్లో వేస్తున్నారని , ఫలితంగా కాలువలు పూడిపోతున్నాయని కమీషనర్ తెలిపారు. సైడ్ కాలువ లో ఇలా చేయటం వలన అవి తగిన ప్రయోజనం నెరవర్చలేకపోతున్నాయన్నారు. సైడ్ కాలువలను మురుగునీరు వెళ్లిపోయేందుకే వాడలన్నారు. నిత్యం చెత్త సేకరించే కార్మికులు షుమారు 18 టన్నుల చెత్తను ఇండ్లనుండి, వీధుల్లో సేకరిస్తున్నారన్నారు. తిరిగి డంపింగ్ యార్డుకు తరలించాల్సిఉందన్నారు. పట్టణంలో ప్రతి ప్రాంతాన్ని సుందరంగా ఉంచాలనే తమ లక్ష్యం కు పర్యజలు తమ సహకారం అందించాలని రమణ బాబు కోరారు. పట్టణంలో ని నంద్యాల, ఒంగోలు రోడ్డు లోగల డివైడ ఆధునీకరణ చేయనున్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని ప్రాంతాలు శుభ్రంగా ఉంచేతమ ప్రయత్నానికి ప్రజా సహకారం కూడా అవసరమన్నారు. అందుకే రాష్ట్రప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రజా భాగస్వామ్యంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర,కార్యక్రమం చేపట్టిందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యమే దీని లక్ష్యం అన్నారు.

## అల్లినగరంలో ఆర్టీసీ బస్సులకు స్టేజి కల్పించకపోవడంతో రాస్తారోకో చేపట్టిన గ్రామస్తులు

*గంట పాటు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తూ ధర్నా చేసిన గ్రామస్తులు, విద్యార్థులు.*

*స్త్రీ శక్తి పథకానికి నోచుకోని అల్లినగరం గ్రామ మహిళలు.*

*గిద్దలూరు డిపో బస్సులను అల్లినగరం వరకు పొడిగించాలని విజ్ఞప్తి.*



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 25**

సముద్రం నిండా నీరు ఉన్న తాగటానికి గుక్కెడు నీరు లభించదు అన్న చందంగా, ఆ గ్రామం మీదుగా నిత్యం పదుల సంఖ్యలో ఆర్టీసీ బస్సులు రాకపోకలు జరుగుతున్నప్పటికీ అవి ఆ గ్రామవాసుల ప్రయాణాలకు ఉపయోగపడకపోవడంతో ఆగ్రహించిన ఆ గ్రామస్తులు, విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేసిన సంఘటన కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో సోమవారం చోటు చేసుకున్నది. కొమరోలు మండలంలోని అల్లినగరం గ్రామం వైయస్సార్ కడప జిల్లా ,ప్రకాశం జిల్లాలకు సరిహద్దుగా ఉంటున్నది. ఆ గ్రామ మధ్యలో గల మైదుకూరు -తాటిచెర్ల ఆర్ అండ్ బి రోడ్డు మీదుగా రాత్రి పగలు కడప, జమ్ములమడుగు, రాయచోటి, పులివెందుల, మార్కాపురం, విజయవాడ తదితర ఆర్టీసీ డిపోలకు చెందిన ఎక్స్ ప్రెస్, అల్ట్రా డీలక్స్ ,సూపర్ లగ్జరీ తదితర రకాలకు చెందిన ఆర్టీసీ బస్సులు ఇటు మార్కాపురం, శ్రీశైలం, విజయవాడ పట్టణాలతో పాటు అటు కడప, రాయచోటి, తిరుపతి, బెంగళూరు ,తదితర పట్టణాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. గత కొంత కాలం వరకు మైదుకూరు డిపోకు చెందిన ఆర్టీసీ ఆర్డినరీ బస్సులు మైదుకూరు- మార్కాపురం మధ్య రాకపోకలు సాగిస్తూ ఉండేవి. దీనితో ఆ గ్రామస్తులు విద్యార్థులు ఆర్డినరీ బస్సులలో కొమరోలు కు రాకపోకలు సాగిస్తూ అవసరాలు తీర్చుకునేవారు .అయితే గత కొంతకాలంగా మైదుకూరు డిపోకు చెందిన ఆర్డినరీ బస్సులను రద్దు చేశారు .దీనితో అల్లీనగరం గ్రామం మీదుగా రాకపోకలు సాగిస్తున్న ఎక్స్ప్రెస్ ,అల్ట్రా డీలక్స్ తదితర బస్సులకు అల్లినగరం గ్రామంలో స్టేజీ లేకపోవడంతో సదరు బస్సులు ఆ గ్రామంలో నిలపటం లేదు. దీనితో ఆ గ్రామస్తులతోపాటు నిత్యం కొమరోలు లోని జూనియర్ కళాశాలలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైవేటు పాఠశాలలకు రాకపోకలు సాగించే విద్యార్థులు ఆటోలను ఆశ్రయించవలసి వస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యార్థం కల్పిస్తూ ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం తమకు వర్తించడం లేదని ఆ గ్రామానికి చెందిన మహిళలు, బాలికలు ఆవేదన నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆటోలు తదితర ప్రైవేటు వాహనాలలో కొమరోలు కు వచ్చి పనులు ముగించుకొని తిరిగి అల్లినగరం గ్రామానికి వెళ్లాలంటే ఎక్స్ప్రెస్ ,అల్ట్రా ఎక్స్ప్రెస్ తదితర బస్సులలో కడప జిల్లాలోని వెంకటాపురం వరకు టికెట్ తీసుకుని అల్లినగరం గ్రామంలో దిగవలసి వస్తున్నదని , అలాగే కడప జిల్లా పోరుమామిళ్ల లో ఆర్టీసీ బస్సులు ఎక్కి అల్లినగరం గ్రామంలో దిగాలంటే కొమరోలు వరకు టికెట్టు తీసుకోవలసి వస్తున్నదని, అయినప్పటికీ ఎక్స్ప్రెస్ అల్ట్రా డీలక్స్ తదితర ఆర్టీసీ బస్సులలో తమను అనుమతించడం లేదనిఆ గ్రామస్తులు చెబుతున్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో మహిళలతోపాటు ,బాలికలకు ఉచిత ప్రయాణ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించినప్పటికీ తమ గ్రామంలో ఆర్టీసీ బస్సులు నిలుపకపోవడంతో తాము నెలవారి అద్దెలతో ఆటోలను మాట్లాడుకుని కొమరోలు లోని కళాశాలలకు, పాఠశాలలకు రాకపోకలు సాగించవలసి వస్తున్నదని ఆ గ్రామానికి చెందిన విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా తమ గ్రామం మీదుగా రాకపోకలు సాగిస్తున్న అన్ని రకాల ఆర్టీసీ బస్సులకు తమ గ్రామంలో స్టేజి కల్పించాలని కోరుతూ ఆ గ్రామస్తులు, విద్యార్థులు సోమవారం గంటపాటు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీనితో ఇరువైపులా వాహన రాకపోకలు నిలిచిపోయాయి .ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కావున తమ గ్రామం మీదుగా రాకపోకలు సాగిస్తున్న అన్ని రకాల ఆర్టీసీ బస్సులకు తమ గ్రామంలో స్టేజీ ఏర్పాటు చేయాలని, అంతేకాక కొమరోలు వరకు రాకపోకలు సాగిస్తున్న గిద్దలూరు డిపోకు చెందిన కొన్ని పల్లె వెలుగు బస్సులను కొమరోలు కు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న అల్లినగరం వరకు పొడిగించాలని కూడా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జిల్లాస్థాయి టెన్నిస్ టోర్నమెంట్లో గిద్దలూరు టెన్నిస్ క్రీడాకారుల ప్రబంజనం




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 25**

కనిగిరి లాన్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కనిగిరి టెన్నిస్ కోర్ట్ నందు జరిగిన జిల్లా స్థాయి టెన్నిస్ పోటీలలో గిద్దలూరుకు చెందిన టెన్నిస్ క్రీడాకారులు 65 సంవత్సరాల పైన విభాగంలో కంచర్లకోటయ్య గౌడ్ , సోడా రామచంద్రారెడ్డి జంట మొదటి స్థానంలో,55 సంవత్సరముల పైన విభాగం లో షేక్ టపావళి, గంజి చంద్రశేఖర్ జంట రెండవ స్థానంలో 45 సంవత్సరముల లోపు పురుషుల విభాగంలో డాక్టర్ సందీప్, ఉక్కటపు మహేష్ జంట మొదటి స్థానంలో విజయం సాధించారు ఈ విజయముల పట్ల ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జీకే మోహన్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాశానికి శారీరక ఆరోగ్యానికి దేహదారుడ్యానికి ఎంతో ఉపయోగా పడతాయని అన్నారు. స్థానిక టెన్నిస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రంగారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గిద్దలూరు పట్టణానికి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కోరారు. రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి పి.త్రిమూర్తి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవులు టెన్నిస్ క్లబ్ కోశాధికారి షేక్ ఖాదర్ బాషా ఉపాధ్యక్షులు శివప్రసాద్ టెన్నిస్ కోచ్ మురళీమోహన్ రెడ్డి , గిద్దలూరు టెన్నిస్ క్రీడాకారులు విజేతలైన అందరిని అభినందించారు.

## శ్రీ నారాయణస్వామికి ఆదివారం ఆదాయం రూ. 1,77,735/-

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 25**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామికి ఆదివారం ఆదాయం 1 లక్ష 77 వేల 735 రూపాయలు భక్తులు ద్వారా వచ్చినట్లు శ్రీ నారాయణ స్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ. 62,860 లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ. 22,620 లు , శాశ్వత అన్నదాన పథకమునకు ఆదాయం రూ. 56,223 లు, మహా ప్రకార నిర్మాణమునకు రూ 25,000 లు, పంచామృత అభిషేకమునకు విరాళము రూ. 11, 032 లు వచ్చినట్లు తెలిపారు ప్రకాశం జిల్లా కంభం వాస్తవ్యులు చిత్తలూరి రామయ్య రాజ్యలక్ష్మి 25 వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు.



## పండుగ మండపాలకు ఉచిత కరెంటు

*హర్షం వ్యక్తం చేసిన గూడంశెట్టి రవికుమార్*

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 25**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గణేష్ మండపాలకు మరియు దసరా నవరాత్రుల పండుగలకు ఉచిత కరెంటు సౌకర్యం కల్పించడం పట్ల మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పండుగల సందర్భంల గణేష్ మండపాలు, దసరా నవరాత్రుల మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా కల్పిస్తూ ఈ నిర్ణయంతో పండుగల సమయంలో భక్తులకు, మండప నిర్వాహకులకు గణనీయమైన ఉపశమనం లభించనుంది. ఇకపై విద్యుత్ బిల్లుల భారంలేకుండా మరింత ఆర్భాటంగా, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించుకోవచ్చునని అన్నారు సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడేందుకు, పండుగల ఆనందాన్ని మరింత విస్తరించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. గణేష్ ఉత్సవాలు, దసరా నవరాత్రులు ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా జరుపుకొనుటకు ఉచిత కరెంటు సౌకర్యం కల్పించడంతో పండుగ శోభను రెట్టింపు చేస్తుందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం- దామచర్ల సత్య





**పొన్నలూరు పెన్ పవర్ ఆగస్టు 25**

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పనిచేస్తుందని రాష్ట్ర మారీ టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. సోమవారం చెరుకూరు గ్రామంలో సొసైటీ చైర్మన్ వడ్డే మాల్యాద్రి ప్రమాణస్వీకారం లో ఆయన పాల్గొన్నారు. మాల్యాద్రితో పాటు డైరెక్టర్లు కే మాల్యాద్రి, ఆదయ్య లకు అభినందనలు తెలియజేశారు. సత్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అలాగే చంద్రబాబు నాయుడు అక్కా చెల్లెమ్మలకు స్త్రీ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని అన్నారు. నాగిరెడ్డిపాలెం నుండి చెరుకూరు వరకు రోడ్డు నిర్మాణానికి మంత్రి స్వామితో మాట్లాడి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. అలాగే సంఘమేశ్వర ప్రాజెక్టు పూర్తి చేసి గ్రామాల్లో ప్రజలకు త్రాగు సాగునీరు అందేతట్లు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ముందుగా చెరుకూరు గ్రామస్తులు సత్యను పెరికిపాలెం గ్రామం నుంచి చెరుకూరుకు ర్యాలీగా సొసైటీ కార్యాలయం వరకు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మండల సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్ , మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, నేలపాటి వెంకటేశ్వర్లు, ఉన్నం శ్రీనివాసరావు, పిల్లి వెంకటనారాయణ, మన్నెం రమణయ్య, దాసరి కృష్ణారావు, మల్లికార్జున రావు, పల్లపోతు రమేష్ బాబు, తిరుపతయ్య, రమణారెడ్డి, పల్లపోతు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై లబ్ధిదారుల హర్షం



**ఉలవపాడు, పెన్ పవర్, ఆగస్టు 25**

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టగా, పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం గ్రామాల్లో ప్రారంభం అయినది. ఉలవపాడు మండలంలోని వీరేపల్లి గ్రామపంచాయతీలోని పడమర ఎస్టీ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఉత్సాహంగా ప్రారంభమైనది. తొలుత కార్డును స్థానిక విఆర్ఓ శ్రీనివాసులు లబ్ధిదారునికి అందజేశారు. ఈ స్మార్ట్ కార్డుల పంపిణీపై లబ్ధిదారులకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటమేరకు స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసిందన్నారు. ఈ స్మార్ట్ కార్డులో ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు ఎప్పుడు, ఎక్కడ సరుకులు తీసుకున్నాడనే సమాచారం నేరుగా ప్రభుత్వానికి చేరుతుందని, దీనివల్ల పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారి యం.శ్రీనివాస్, డీలర్ గురవయ్య, టిడిపి నాయకులు కాకర్లపూడి ఆదినారాయణ, జీ.సత్య ప్రభాకర్. వై.నతానియేలు. దోనెంపూడి నరసింహారావు, విద్యాకమిటీ చైర్మన్ తాటితోటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కొమరోలు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నూతన మేనేజర్‌గా గొట్టిపాటి అన్వేష్ కుమార్

### *తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు బదిలీపై వచ్చిన అన్వేష్ కుమార్*

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 25**



కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నూతన మేనేజర్ గా గొట్టిపాటి అన్వేష్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు లో మేనేజర్ గా గత 3 సంవత్సరాలుగా పనిచేసిన మోహన్ కుమార్ ను అన్నమయ్య జిల్లా వాల్మీకి పురంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గా బదిలీ చేశారు. మోహన్ కుమార్ స్థానంలో కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు కు నూతన మేనేజర్ గా గొట్టిపాటి అన్వేష్ కుమార్ ను నియమించడంతో ఆయన సోమవారం బాధితులు చేపట్టారు. ఆ సందర్భంగా బ్యాంకు సిబ్బంది అన్వేష్ కుమార్ కు స్వాగతం పలికి ఆహ్వానించారు . తెలంగాణలో పని చేస్తున్న అన్వేష్ కుమార్ ను ఆంధ్రప్రదేశ్ కు బదిలీ చేయడంతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం అధికారులు అన్వేష్ కుమార్ ను కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శాఖకు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బ్యాంకు సిబ్బంది, ఖాతాదారుల, డిపాజిట్ దారుల సహాయ సహకారాలతో బ్యాంక్ అభివృద్ధికి, ఖాతాదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్వేష్ కుమార్ పెన్ పవర్ ప్రతినిధికి తెలిపారు. బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, డిపాజిట్ దారులు కూడా తమ వంతుగా తనకు సహకరించి బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్వేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరణ -కేతం శ్రీనివాసులు




**పెన్ పవర్, కంభం ఆగస్టు 25**

కంభం సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడిగా కేతం శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ టిడిపి కార్యకర్తగా గుర్తింపు పొందిన కేతం శ్రీనివాసులు టిడిపి పార్టీని ముందుండి నడిపించాడు. మొదటినుండి టిడిపి పార్టీకి అండగా ఉన్నాడు . ఎట్టికేలకు మొదటిసారిగా కంభం సొసైటీ బ్యాంక్ అధ్యక్షునిగా పదవి దక్కడం అదృష్టంగా భావించాడు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కేతం శ్రీనివాసులు మాట్లాడుతూ కంభం సహకార సొసైటీలో రైతులసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రైతు సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా ప్రతి ఒక్కరు సంప్రదించాలన్నారు. రైతుల పెండింగ్ బకాయిలపై దృష్టి పెట్టి సొసైటీ బ్యాంక్ లాభాల్లో నడిచే విధంగా చూస్తానన్నారు. టిడిపి పార్టీ తరఫున తమపై నమ్మకం ఉంచి సొసైటీ అధ్యక్షుని స్థానం దక్కడం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పలువురు అభిమానులు టిడిపి కార్యకర్తలు ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. తమను గుర్తించి బాధ్యతలు అప్పజెప్పిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి జిల్లా ఎమ్మెల్యేలకు సీఎం నారా చంద్రబాబు నాయుడుకి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల మహా ధర్నాలో పాల్గొన్న నాయకులు




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 25**

విజయవాడలో డీఎస్సీ 2003 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు భారీ ఎత్తున మహా ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం తమకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని వారు డిమాండ్ చేస్తూ సి ఎస్ పురం మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ డీఎస్సీ 2003 ప్రక్రియ ప్రభుత్వ పరిపాలన కారణాల వలన ఆలస్యం జరగడం వల్ల మాత్రమే ఉపాధ్యాయులు నష్టపోయారని ప్రభుత్వం వెంటనే డీఎస్సీ 2003 వారికి పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ పురం నాయకులు కె చెన్నయ్య, జి శ్రీహరి, షేక్ నాయబ్ రసూల్, ఎం రామయ్య, జి రామకృష్ణ, షేక్ హమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

### *ఎంపీపీ వెంకటేశ్వర్లు, మేకల బాలు*



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 25**

నంద్యాలలో సి ఎస్ పురం వి ఆర్ నగర్ కు చెందిన బండారు దేవదాస్ ఇటీవల కారు ఢీకొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీపీ మూడ మంచి వెంకటేశ్వర్లు, మేకల బాలు, బోయమడుగుల సర్పంచ్ బొట్ల చిరంజీవి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా బండారు దేవదాస్ కుటుంబ సభ్యులకు ఎంపీపీ మూడమంచి వెంకటేశ్వర్లు 20 వేల రూపాయలు మేకల బాలు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## నూరుపేద మహిళకు నిత్యవసర సరుకులు అందజేత




**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 25**

కుటుంబ పోసిన కష్టతరమై సహాయం కోసం ఎదురుచూస్తున్నా ఓ మహిళకు షేక్ మహమ్మద్ రసూల్, నసీమా దంపతులు ఆమెకు నిత్యవసర సరుకులు అందజేశారు. సోమవారం పట్టణంలోని జగదీశ్వరి థియేటర్ సమీపంలో నివసిస్తున్న సునీత అనే మహిళకు ఈ సరుకులను అందజేశారు. కూలి పని చేసుకుంటూ జీవించే సునీత రోడ్డు ప్రమాదానికి గురైంది. అప్పటినుండి కు టుంబ పోషణ కరువైంది. దీంతో సహాయం కోసం ఎదురుచూస్తుంది. ఈ విష యం తెలుసుకున్న మహ మ్మద్ రసూల్, నసీమా ఆమెకు సహాయం చేసి మంచి మనసులు చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె రసూల్, నసీమా దం పతులకు కృతజ్ఞతలు తెలి పింది. ఈ కార్యక్రమంలో కాకుల మల్లికార్జున, హోం గార్డు చెన్నుపల్లి కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువకుల సరదా.. చెరువులోకి పల్టీలు కొట్టిన కారు.

## హైదరాబాద్ ప్రాంతం వారిగా గుర్తింపు -ఎవరికి ఏ ప్రాణాపాయం లేదు

**పెన్ పవర్, కంభం ఆగస్టు 25:**

ఓ ఫంక్షన్ నిమిత్తం కంభం కు వచ్చిన హైదరాబాద్ యువకులు సరదా కోసం సోమవారం కంభం చెరువు కట్టకు వెళ్లారు. సెల్ఫీలతో పాటు ఫోటోలు తీసుకుంటుండగా. వారి కారు చెరువులోకి మూవ్ అయ్యింది. దీంతో కారులో ఉన్న యువకుడు కారులో నుంచి ప్రమాదవశాత్తు బయటపడ్డాడు. కారు ఒక్కసారిగా పల్టీలు కొట్టి చెరువులో పడిపోయింది. సమాచారంతో చెరువు కట్టపై ఉన్న యువకులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. ఫోటోలు సెల్ఫీలు దిగుతున్న యువకులు ఒక్కసారిగా ఆందోళన గురి అయ్యారు. కాగా ఆ యువకులు హైదరాబాద్ కు సంబంధించిన వారుగా భావిస్తున్నారు. వారి వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉన్నది. ఇలాంటి సంఘటన జరగడం మొదటి సారి అని ఈ ప్రాంత వాసులు భావిస్తున్నారు.





# ప్రజలకు మంచి చేయడంలో చంద్రబాబు పట్టువదలని విక్రమార్కుడు : ప్రత్తిపాటి








**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 25:**

చిలకలూరిపేట: ప్రజలకు మంచి చేయడంలో ముఖ్యమంత్రి పట్టువదలని విక్రమార్కుడని, హంద్రీనీవా ద్వారా కృష్ణా నీటిని కుప్పానికి తరలించిన ఆయన సంకల్పంతో, ఆ ప్రాంత ప్రజలు.. రైతుల సంతోషానికి అవధుల్లేవని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.పట్టణంలోని కూరగాయల మార్కెట్ పక్కన నూతన చేపల మార్కెట్, మాంసం మార్కెట్ల దుకాణ సముదాయం నిర్మాణానికి సోమవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు, స్థానికుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**3 నెలల్లో దుకాణసముదాయ నిర్మాణం పూర్తికావాలి**

పట్టణాభివృద్ధికి అవసరమైన నిధులు అందించడంలో కూటమిప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తోందని, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల విషయంలో అధికార యంత్రాంగం వేగంగా స్పందించాలని ప్రత్తిపాటి సూచించారు. రూ.1.22 కోట్లతో చేపట్టిన నూతన చేపల, మాంసం మార్కెట్ సముదాయం నిర్మాణ పనులు 3 నెలల్లో పూర్తిచేయాలని, పనులకు సంబంధించిన ప్రగతిని ప్రతినెలా తనకు తెలియచేయాలని ప్రత్తిపాటి స్థానిక మున్సిపల్ డీఈ రహీంని ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపించినా, సకాలంలో పూర్తి అవ్వకపోయినా, అధికారులే బాధ్యులవుతారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. దుకాణాలు నిర్మించి తమకు అప్పగించాక వ్యాపారులు వాటిని జాగ్రత్తగావినియోగించుకోవాలని, రోడ్లపై వ్యర్థాలు, ట్రాఫిక్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యాపారం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**సంక్షేమం పేరుతో.. జగన్ రాష్ట్రాన్నే ఊడ్చేశాడు**

గతంలో హంద్రీనీవా కాలువలో నీళ్ల సెట్టింగ్ వేసిన జగన్ నాడు ప్రజల్ని మోసగించి,తనపబ్బంగడుపుకున్నాడన్న ప్రత్తిపాటి. నేడు చంద్రబాబు పట్టుదలతో నీటిని తరలించి తన ప్రాంత ప్రజల కష్టాలు తీర్చాడన్నారు. సినిమావాళ్ల మాదిరి సెట్టింగులు వేసి జనాన్ని మోసగించిన నాడే జగన్ బండారం బయటపడిందని, ఆయన పనితనం కేవలం మాటలకే పరిమితమని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. బటన్ నొక్కుడు పేరుతో ప్రజలకు పావలా ఇచ్చిన జగన్, సంక్షేమం పేరుతో తన అవినీతి మీడియాలో అంతకు పదింతలు ఊదరగొట్టించుకొని, చివరకు రాష్ట్రాన్నే ఊడ్చేశాడని ప్రత్తిపాటి చెప్పారు. మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలఆలోచనలు పసిగడుతూ, సంక్షేమ పథకాల్లో కూడా నూతనవిధానాలు ప్రవేశపెట్టడం చంద్రబాబుకే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, వార్డు కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాలలో ఐ టిడిపి కమిటీ కార్యవర్గాల ఎన్నికలు ఏకగ్రీవం



చుండు అనిల్



N. నాగ భరత్



నెల్లూరి రేవంత్



షేక్ సలీం మాలిక్



షేక్ అజారుద్దీన్



పఠాన్ చిన్నం నాగూర్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 25**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా మండల స్థాయి ఐ టిడిపి కమిటీల ఎన్నికలు విజయవంతంగా పూర్తి అయ్యాయి. సోమవారం చిలకలూరిపేట పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా కొత్త కార్యవర్గాలను ఎన్నుకున్నారు. చిలకలూరిపేట మండల ఐ టిడిపి కమిటీ అధ్యక్షుడు నెల్లూరి రేవంత్, ప్రధాన కార్యదర్శి షేక్ సలీం మాలిక్, నాదెండ్ల మండల ఐ టిడిపి కమిటీ అధ్యక్షుడు: చుండు అనిల్ , ప్రధాన కార్యదర్శి: నల్లమోతు నాగ భరత్, యడ్లపాడు మండల ఐ టిడిపి కమిటీ అధ్యక్షుడు: షేక్ అజారుద్దీన్, ప్రధాన కార్యదర్శి పఠాన్ చిన్నం నాగూర్, ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి, నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయి బాబా, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాన్ని సందర్శించిన సమగ్ర శిక్ష సమన్వయకర్త



**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 25**

వేటపాలెం మండలంలోని నాయనపల్లి తూర్పున గలమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 'భవిత కేంద్రము'ను 'సమగ్ర శిక్ష' సహిత విద్య సమన్వయకర్త ఎం.జోత్స్న సందర్శించారు. భవిత కేంద్రానికి సంబంధించిన అన్ని రికార్డులను ఆమె తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. శోభాదేవి, ఫిజియోథెరపిస్ట్ కె. చైనయ, ఎస్. ధనలక్ష్మి, ఆర్. శ్రీధర్, బి. సారమ్మ పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 25**

సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమేష్ తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బాషా మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంచుకోవాలని సూచించారు. స్కూల్ హెచ్ఎం నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలి బ్యాంకులు అందించే బీమా పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమం రిసోర్స్ పర్సనల్ అశోక్, శ్రీను, ట్రైనర్లు అనిల్, మీరా మొహిద్దిన మాట్లాడారు తరువాత కార్యక్రమం డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ కార్యక్రమలు కోసం ప్రామాణికమైన మెటీరియల్ కిట్ ను అతిథుల చేత ప్రారంభించారు.



## విద్యార్థులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు






**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 25**

పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్ష సహకారంతో పల్నాడు జిల్లా విద్యావిభాగం ఆధ్వర్యంలో నరసరావుపేట నియోజకవర్గంలోని లింగంగుంట్లలో గల జిల్లా పరిషత్ హైస్కూల్, శంకరభారతిపురంలో ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ శిబిరం ఉదయం 10 గంటలకు ప్రారంభమై, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన వీల్‌చైర్లు, కృత్రిమ అవయవాలు, వినికిడి సాధనాలు, బ్రెయిలీ కిట్లు వంటి ఉపకరణాల నిర్ధారణ జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు ఉచితంగా ఉపకరణాలు అందించేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తన ప్రసంగంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సమాజంలో సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ శిబిరం వారి విద్యా, సామాజిక అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుంది. సమగ్ర శిక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపడుతున్న ఈ చొరవలు విద్యార్థుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య నిపుణులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

### సమస్యలు వెల్లబుచ్చుకున్న 58 మంది అర్జీ దారులు

### అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి -జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 25**

అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 58 మంది అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ పి.జి.ఆర్.ఎస్ సెల్ సీఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## ఎరువుల గోదాములో తనిఖీలు





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 25**

మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలోని సోమశేఖర్ ఫర్టిలైజర్స్ లో విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఫారం లేని,ఇన్ క్లూజన్ కాని 5.98 మెట్రిక్ టన్నుల, రూ.35446 ల విలువైన ఎరువులను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఎవరూ కూడా ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులు విక్రయించటానికి వీలు లేదని స్పష్టం చేశారు. అలా చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మ రెడ్డి, విజిలెన్స్ ఏఓ సిహెచ్ ఆదినారాయణ,సి.ఐ కె.చంద్ర శేఖర్ తనిఖీలు నిర్వహించారు.

## రాజకీయ నాయకులు అంటే నిజమైన ప్రజాసేవకులు అని నిరూపించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 25:**

నరసరావుపేట శాసనసభ్యులు డా " చదలవాడా అరవింద బాబు సోమవారం రోజున ప్రజలతో మమేకమై వార్డులలో తిరిగారు. గుంటూరు రోడ్‌లో నూతనంగా ప్రారంభమైన సీత టీ కేఫ్ ను సోమవారం ప్రారంభించారు. రాజకీయ నాయకులు ప్రజాసేవకులు అని, పవర్ పాలిటిక్స్‌లో నిజమైన పవర్ ప్రజలదేఅని, అందుకే ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేకమై, ప్రజలకు సేవకులుగా ఉండాలి అని అన్నారు. దేశంలో దాన్ని నిజం చేసి చూపించే నాయకులు అరుదుగా కనిపిస్తారని వారిలో అరవింద బాబు ఒకరని కొందరు ప్రజలు వాపోయారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాను ఒక చాయ్ వాలా అని గర్వంగా చెప్పుకున్న విషయం అందరికీ తెలిసిందే. అదే స్ఫూర్తితో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గుంటూరు రోడ్‌లో నూతనంగా ప్రారంభమైన సీత టీ కేఫ్ ను ప్రారంభించి ఆయన స్వయంగా ప్రజలకు టీ అందిస్తూ చాయ్ వాలా అవతారంలో కనిపించారు. ప్రజలతో మమేకమై, వారి మనసులు గెలుచుకుంటూ ప్రజాసేవకుడి నిజమైన రూపాన్ని చూపించిన ఆయన తీరు అక్కడి వారికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యే అరవింద బాబు ఈ వినయపూర్వక వైఖరి రాజకీయ నాయకులు ప్రజలకు దగ్గరవడానికి ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# రియాజ్‌కు చీరాల పార్టీ నాయకుల అభినందనలు



**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 25**

జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంలో చీరాల నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు ఆయనను ఘనంగా అభినందించి నట్లు మండల పార్టీ అధ్యక్షులు మార్కండేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, సెంట్రల్ ఆంధ్ర జోన్ కమిటీ సభ్యులు తోట రాజశేఖర్, చీరాల పట్టణ యువ నాయకులు అశోక్ కుమార్, కదలి లక్ష్మణ్ ,చీరాల ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు లక్కాకుల లక్ష్మి, కనపర్తి రామారావు తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 25**

సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 190 వినతులు అందాయని, పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టడాలు నిర్మించిన వాటిని జెసిబి లతో కూల్చివేయాలని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బాపట్ల,డి ఎల్ డి వో కు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. వార్తాపత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తల పై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. స్వామిత్వ సర్వే పురోగతిపై ఎంపీడీవోలతో ఆయన సమీక్షించారు. ప్రతిరోజు స్వామిత్వ సర్వేపై సమీక్ష నిర్వహిస్తానని, అందుకు అధికారులందరూ నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ పనులపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ పై వీక్షణ సమావేశం నిర్వహిస్తారని, అందుకు సంబంధించి సంబంధిత అధికారులందరూ నివేదికలతో వీక్షణ సమావేశమునకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. పి4 కార్యక్రమంలో నీడ్ బేస్డ్ సర్వేను 100% పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. తల్లికి వందనం పథకంలో ఈకేవైసీ పూర్తి చేసి లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ అయ్యే విధంగా చర్య తీసుకుని పెండింగ్ లేకుండా చూడాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామాలలో, మండలాలలో, పట్టణాలలో అధిక సంతానంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు కుటుంబ నియంత్రణ పై అవగాహన కల్పించి ఆడవారికి మరియు మగవారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకొనుటకు ప్రోత్సహించి, ఆపరేషన్లు చేసిన డాక్టర్లకు, ఏఎన్ఎం లకు ప్రోత్సాహక నగదు చెక్కులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్,పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, డి ఎల్ డి వో లు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు ఇంత దిగజారి రాజకీయం చేస్తారు అనుకోలేదు

## రాచకొండ లక్ష్మయ్య





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.25**

అభివృద్ధి కార్యక్రమాలు వాటి గురించి ప్రజలకు తెలిసే విధంగా రోడ్డు బ్యానర్లు కట్టి సంవత్సర కాలంలో ఈ ప్రభుత్వం ఏమేమి కార్యక్రమాలు చేశారో ప్రజలకు తెలిసే విధంగా రోడ్డు బ్యానర్లు ప్రదర్శనగా అక్కడికి వచ్చిన అధికారులు కాని ప్రజల కానీ అందరికీ సంక్షేమ పథకాల గురించి తెలుపడానికి ఫ్లెక్సీలు కట్టారు, కానీఈ వైసిపి పనికిమాలిన నాయకులు వాటిని వక్రంచి మాట్లాడటం జరిగింది, కానీ నిజానికి అవి పరదాలు కావు సాక్షిలో నిన్న పెద్దాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం సందర్భంగా డివైడర్‌పై కట్టిన ఫ్లెక్సీలు మాత్రమే. ఆ ఫ్లెక్సీల వెనుక వైపు చిత్రాలు తీసి పరదాలు అని ఫేక్ అపప్రచారం చేయడం నిజంగా దిగజారుడు పని. పట్టపగలు పట్టణం మధ్యలో వేలాది ప్రజల సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పర్యటించిన ఈ కార్యక్రమం టెలివిజన్‌లో ప్రత్యక్ష ప్రసారం అయ్యి లక్షలాది మంది వీక్షించారు. అయినా కూడి ఫ్లెక్సీల వెనుక వైపు ఫోటోతో పరదాల వెనక సీఎం పర్యటన అని ముందుపేజీలో రాయడం అంటే మీ సైకో అధినేత కోసం మీరు ఎంత దారుణంగా వంగిపోయారో స్పష్టమవుతోందిదని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఆవిరల కృషి




**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 25**

నియోజకవర్గాలలోని ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఆవిరాల కృషి చేస్తున్నదని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ తెలిపారు. సోమవారం కేంద్ర జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నాయకులు స్వీకరించారు.ఈ సందర్భంగా అనూరాధ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల నుంచి పలు సమస్యలపై ప్రజలు దాఖలు చేసిన అర్జీలను స్వీకరించటం జరిగిందన్నారు. వచ్చిన అర్జీలను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులకు అందించి ఆ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు జరిగే విధంగా కృషి చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, గుంటూరు లీగల్ సెల్ నరసింహారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# స్వామిత్వ సర్వేని పరిశీలించిన తాసిల్దార్ ప్రభాకర్ రావు

**చిన్నగంజాం, పెన్ పవర్, ఆగస్టు 25**

చిన్నగంజాం గ్రామపంచాయతీలో జరుగుతున్న స్వామిత్వ సర్వేను మండల తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామిత్ర సర్వే చాలా ముఖ్యమైనదని దీని ద్వారా పంచాయతీరాజ్ పనితీరు మెరుగుపరచుకోవచ్చని ప్రజల జీవన అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందని భవిష్యత్తులో భారత ప్రజలకు ఈ సర్వే చాలా ఉపయోగకరమని అకౌంటెబిలిటిని పెంచుతుందని కనుక సర్వేలో పాల్గొనే సిబ్బంది చిత్తశుద్ధితో నిజాయితీతో సర్వే చేపట్టాలని అప్పుడే ఈ సర్వే ఫలితాలు సక్రమంగా అందుపుచ్చుకోగలమని సిబ్బందికి తెలియజేశారు కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటు చినగంజాం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణచంద్రరావు పంచాయతీ కార్యదర్శి కే అంజయ్య సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పవిత్ర యజ్ఞంలా పవన్ కళ్యాణ్ సేనతో సేనాని సమావేశాలు -ఆళ్ళ హరి

**పెన్ పవర్, గుంటూరు,ఆగస్ట్.25**

దేశం...రాష్ట్రం... ప్రజలు బాగుండాలని పరితపించే నాయకుడు పవన్ కళ్యాణ్ కూటమి విజయంలో జనసేనది కీలకపాత్ర పార్టీ బలోపేతంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్న జనసేనాని సోమవారం సేనతో సేనాని పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఈ నెల 28 నుంచి 30 వరకు విశాఖపట్నంలో జనసైనికులతో జరగనున్న విస్తృత సమావేశాలను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక పవిత్ర యజ్ఞంలా నిర్వహించనున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సోమవారం శ్రీనివాసరావుతోటలో సేనతో సేనాని పోస్టర్లను పార్టీ శ్రేణులతో కలిసి అయన ఆవిష్కరించారు. దేశం బాగుండాలని ప్రజలు ఆనందంగా ఉండాలని పరితపించే వ్యక్తి పవన్ కళ్యాణ్ అంటూ కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడటంలో జనసేనది కీలకపాత్ర అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ దాష్టికాలను జనసైనికులు ఎదురొడ్డీ ధైర్యంగా పోరాడారన్నారు. ప్రజలకోసం జనసైనికులు ఎన్నో ఇబ్బందులు ఎదురుకున్నారని , మరెన్నో త్యాగాలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడటంలో జనసేనది కీలకపాత్ర అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పధకాలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అన్ని విభాగాల శ్రేణులతో మూడు రోజుల పాటు వివిధ స్థాయిల్లో సమావేశాలు జగనున్నాయని తెలిపారు. పార్టీ బలోపేతం , భవిష్యత్ కార్యాచరణకు సంభంధించి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని ఆళ్ళ హరి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శిలు బండారు రవీంద్ర , మెహబూబ్ బాషా , కొత్తకోట ప్రసాద్ , మారుతీ కిషోర్ , వడ్డే సుబ్బారావు , బద్రి , స్టూడియో బాలాజీ , నందూరి స్వామి , ఇల్లా శేషు , జక్కా రాఘవులు , కుమారస్వామి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.





# ఎల్.హెచ్.ఎం.ఎస్. సద్వినియోగం చేసుకోవాలి

## పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, ఐ.పి.ఎస్



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 25**

పల్నాడు ప్రజల ఆస్తుల రక్షణకు కవచంలా ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రగటనలో తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ, పంచాయితీ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలకు ఈ సేవలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని అయన అన్నారు. వేసవి సెలవులు, పండుగలు లేదా ఇతర అవసరాల నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లో ఈ యాప్ ను తప్పక వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎల్.హెచ్.ఎం.ఎస్. యాప్ వినియోగం విధానం: ఇంటి యజమానులు తమ స్మార్ట్‌ఫోన్‌లో ఎల్.హెచ్.ఎం.ఎస్. యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని, పేరు, ఫోన్ నంబరు, చిరునామా, సేవలు అవసరమైన తేదీలు వంటి వివరాలు నమోదు చేసి వినతి పంపాలి. వినతి పంపిన తర్వాత వారికి ఒక నమోదు సంఖ్య వస్తుంది. అనంతరం పోలీసులు సంబంధిత ఇంటిని సందర్శించి, భద్రతా పరికరాలు, ముఖ్యంగా కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా వహిస్తారన్నారు. ఎవరు అనుమానాస్పదంగా ఇంటి పరిసరాలలోకి వచ్చిన వెంటనే పోలీసు నియంత్రణ గదికి సమాచారం చేరుతుంది. అదే సమయంలో హెచ్చరిక గంట మోగి, పోలీసులు అప్రమత్తమై దొంగతనాన్ని అరికట్టుతాము అని చెప్పారు. ఈ విధానం వలన నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు ఎప్పుడైనా బయటకు వెళ్ళేటప్పుడు ఎల్.హెచ్.ఎం.ఎస్. సేవలను వినియోగించుకోవాలని, పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సూచించారు.

# ప్రజాసేవకుడి నిజమైన అవతారం

## నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 25**

నరసరావుపేట శాసనసభ్యులు డా " చదలవడా అరవింద బాబు ప్రజలతో మమేకమే తిరిగారు. గుంటూరు రోడ్‌లో నూతనంగా ప్రారంభమైన సీత టీ కేఫ్ ను సోమవారం ప్రారంభించారు. రాజకీయ నాయకులు ప్రజాసేవకులు అని అన్నారు. పవర్ పాలిటిక్స్‌లో నిజమైన పవర్ ప్రజలదే. అందుకే ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేకమై, ప్రజలకు సేవకులుగా ఉండాలి అని అన్నారు. దేశంలో దాన్ని నిజం చేసి చూపించే నాయకులు అరుదుగా కనిపిస్తారని కొందరు ప్రజలు వాపోయారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాను ఒక చాయ్ వాలా అని గర్వంగా చెప్పుకున్న విషయం అందరికీ తెలిసిందే. అదే స్ఫూర్తితో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గుంటూరు రోడ్‌లో నూతనంగా ప్రారంభమైన సీత టీ కేఫ్ ను ఆయన స్వయంగా ప్రజలకు టీ అందిస్తూ చాయ్ వాలా అవతారంలో కనిపించారు. ప్రజలతో మమేకమై, వారి మనసులు గెలుచుకుంటూ ప్రజాసేవకుడి నిజమైన రూపాన్ని చూపించిన ఆయన తీరు అక్కడి వారికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యే అరవింద బాబు ఈ వినయపూర్వక వైఖరి రాజకీయ నాయకులు ప్రజలకు దగ్గరవడానికి ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# మట్టి గణపతి ముద్దు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పర్యావరణానికి పెనుముప్పు -కమిషనర్ పులి శ్రీనివాసులు





**పెన్ పవర్, గుంటూరు,ఆగస్ట్ 25**

మట్టి గణపతే మహా గణపతి అని ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక చవితి వేడుకలకు కంకణబద్దులు కావాలని, ప్రధానంగా యువత కాలుష్యరహిత పండుగల నిర్వహణలో ముందు భాగాన ఉండాలని గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. సోమవారం 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ పర్యావరణహిత పండుగ చేసుకోవాలని రూపొందించిన వాల్ పోస్టర్ ని కమిషనర్ తమ చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి పెను ముప్పు వాటిల్లుతోందన్నారు. మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిది కాదని ప్రతి ఒక్కరూ ఈ చిన్న విషయాన్ని అర్ధం చేసుకోవాలన్నారు. కనుక వినాయక చవితి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణంను అందించగలమని పేర్కొన్నారు. కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ షుమారు 2500ల మట్టి వినాయక ప్రతిమలను వినాయకచవితి సందర్భంగా ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ కూడా పర్యావరణానికి ప్రమాదం వాటిల్లని విధంగా పండుగలు జరుపుకోవడంలో ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, ఇర్రి సాయి పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణంలో తనిఖీలు





**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 25**

వేటపాలెం మండలంలోని ఎరువులు దుకాణాలు రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టారు ఈ సందర్భంలో వేటపాలెం తాసిల్దార్ కె. గోపికృష్ణ అలాగే వ్యవసాయ అధికారి ఎం. సరిత పలు షాపులు రికార్డులు లైసెన్సులు పరిశీలించారు ప్రతి దుకాణదారుడు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలియజేశారు రైతులు అవసరమైన అంతవరకు ఎరువులు తీసుకోవాలి. ఎమ్మార్పీ ధరలకే రైతులకు అందచేయాలి సూచించారు ఈ కార్యక్రమంలో గోపికృష్ణ , మున్నంగి జస్వంత్ ఇశ్రా మరియు వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలిలో ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు






**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 25**

పొదిలిలో సోమవారం నాడు విజిలెన్స్ అధికారులు ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ఎరువులు పురుగు మందుల దుకాణాలపై దాడులు జరిపి ఆయా షాపుల్లోనే రికార్డులను పరిశీలించారు. అలాగే నియమ నిబంధనలను అతిక్రమించి విశ్వనాధపురం లోనే ఒక షాపు నిర్వాహకుడు అనుమతి లేని 17 00 బస్తాలను అక్రమంగా నిల్వ ఉంచిన విషయాన్ని విజిలెన్స్ అధికారులు గుర్తించారు. అలాగే ఆ గోడౌను ను సీజ్ చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనలను అతిక్రమించి ఎరువులు పురుగుమందుల వ్యాపారాలు నిర్వహించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారి రవిబాబు హెచ్చరించారు. అనుమతి లేకుండా నియమ నిబంధనలను అతిక్రమించి అక్రమంగా ఎరువులను నిల్వచేసిన ఎరువు దుకాణాల యజమానిపై పలు సెక్షన్లతో క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు విజిలెన్స్ అధికారి రవిబాబు చెప్పారు.

# గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి మరో మైలురాయి -ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 25**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయి. సోమవారం 35వ డివిజన్‌లో సుమారు ?3.40 కోట్ల విలువైన సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ..ఈ రోజు 35వ డివిజన్‌లో రఘురామ్ హాస్పిటల్ నుండి కృష్ణనగర్ 2వ లైన్ వరకు, కృష్ణనగర్ 2వ లైన్ నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు, కుందుల రోడ్ నుండి పిఎఫ్ ఆఫీస్ రోడ్ వరకు, పిఎఫ్ ఆఫీస్ రోడ్ నుండి కృష్ణనగర్ మెయిన్ రోడ్ వరకు, కృష్ణనగర్ 5వ లైన్‌లో చర్చి నుండి యూనియన్ బ్యాంక్ వరకు, యూనియన్ బ్యాంక్ నుండి కృష్ణనగర్ మెయిన్ రోడ్ వరకు సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణం జరగనుంది. అదేవిధంగా టి జె పి ఎస్ కాలేజ్ రోడ్ పక్కన క్రిస్టినా నగర్ వద్ద సీసీ డ్రెయిన్ నిర్మాణం, పేవర్ బ్లాక్ పనులు చేపడుతున్నారు. మొత్తం ఈ పనుల అంచనా వ్యయం ?3.40 కోట్ల పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఈ కార్యక్రమాలలో ఒక కీలక ముందడుగవుతుందన్నారు. గతంలో కూడా రోడ్లు, డ్రెయిన్లు, శానిటేషన్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలే ప్రజలకు అత్యంత అవసరమని, వాటి కోసం నిరంతరం కృషి చేస్తానని, పనుల నాణ్యత విషయంలో కాంట్రాక్టర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి



శ్రీనివాసులు, కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్,జనసేన అధ్యక్షుడు బాబు, పాకాలపాటి శ్రీకాంత్ మరియు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవన కార్మికుల సమస్యలు అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్తా..ఎమ్మెల్యే నసీర్



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 25**

కార్మికులకు ప్రభుత్వ పరంగా తోడుగా నిలుస్తాం. కార్మికులంతా సంక్షేమ బోర్డులో రిజిస్టర్ అవ్వాలి మృతి చెందిన భవన నిర్మాణ కార్మికునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నసీర్ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ హామీ ఇచ్చారు. పాత గుంటూరుకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు వేజండ్ల కోదండ రామయ్య మృతి చెందడంతో సోమవారం ఎమ్మెల్యే నసీర్ ఆయన స్వగృహానికి వెళ్లి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి కార్మికుడు సంక్షేమ బోర్డులో రిజిస్టర్ చేయించుకోవాలని సూచించారు. దీనిపై కార్మిక శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. రిజిస్టర్ అయిన భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. సహజ మరణమైతే రూ.60 వేలు సాయం చేస్తారని వెల్లడించారు. కార్మికుల కుమార్తెల వివాహానికి రూ.20 వేలు, ప్రసవ సమయంలో రూ. 30 వేలు, ప్రమాదవశాత్తు గాయపడి, పని చేయలేని స్థితిలో ఉన్న కార్మికులకు గరిష్టంగా నెలకు రూ. 4,500 వరకు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. అసంఘటిత కార్మికులకు సైతం ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మకులు అధికంగా ఉన్నారని, వీరికి తాను ప్రభుత్వ పరంగా సౌకర్యాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల పిల్లల చదువులు, ఉద్యోగాల విషయంలో తనను సంప్రదించాలని సూచించారు.

# స్వమిత్వ స్కీమ్ - ఇంటి స్థలం ఆస్తి సర్వే



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 25**

స్వమిత్వ స్కీమ్ అనేది,గ్రామాలలో ఇండ్ల స్థలాల మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే,మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథక మనీ మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిని ఎస్ వెంకటరమణ అన్నారు.సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం సామాజిక-ఆర్థిక సాధికారతను,స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర-రంగ పథకంగా 2020 ఏప్రిల్ 24న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారన్నారు.ఆస్తి సర్వే కార్యక్రమం గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే,మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథకమని,ఇది సామాజిక-ఆర్థిక సాధికారతను,స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర-రంగ పథకంగా ప్రారంభించారన్నారు. 2021 నుండి 2025 వరకు దేశవ్యాప్తంగా 6.62 లక్షల గ్రామాలను ఈ పథకంలో సర్వే చేయనున్నారని.ఆస్తి డేటాను సేకరించేందుకు డ్రోన్ లతో సహా వివిధ సాంకేతికతను ఉపయోగించ నున్నారన్నారు.పథకం ప్రారంభ దశ 2020-21లో మహారాష్ట్ర,కర్ణాటక, హర్యానా,ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్,పంజాబ్, రాజస్థాన్‌లోని ఎంపిక చేసిన గ్రామాలలో అమలుచేయబడిందని,ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో ఈ పథకం అమలు జరుగుతున్నది అన్నారు.నేడు భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామంలో సర్వే చేపట్టినట్టు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# డీఎస్సీతో నిరుద్యోగుల కల సాకారం

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు**

**డీఎస్సీ ఆపాలన్న జగన్ కుట్రలను తిప్పికొట్టాం**

**యువతకు మేలు చేయాలనే సంకల్పం నెరవేరింది**

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 25**

కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించడం నిరుద్యోగులకు కలలు సాకారం చేయడమేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ విజయవంతం అమలు చేసిన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కు సోమవారం పత్రిక ప్రకటనలో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ చెప్పడం దేశ చరిత్రలోనే ఏపీని విద్యా రంగంలో సముచిత స్థానంలో నిలబెడుతుందని పేర్కొన్నారు. యువత బాగుపడటం ఇష్టంలేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేశారని మండిపడ్డారు. 2014-19 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తే..టీడీపీ ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 13 డీఎస్సీల ద్వారా 1,80,208 పోస్టులిచ్చి చరిత్ర సృష్టించినట్లు పేర్కొన్నారు. ఎన్ని కుట్రలు చేసినా యువతకు మంచి చేయాలనే లక్ష్యంతో డీఎస్సీని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులతోపాటు ప్రతి తరగతికి ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. 2019 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 2 లక్షల 30 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, టీచర్ పోస్టులు 23 వేలకుపైగా ఖాళీగా ఉన్నాయని తెలిపారు. డీఎస్సీ పేరిట జగన్ యువతకు మోసం చేశారని మండిపడ్డారు. గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న గురువులను మద్యం దుకాణాల ముందు కాపలా పెటించిన దుర్మార్గానికి ఒడిగట్టింది జగన్ కాదా అని ప్రశ్నించారు. సిఫార్సు బదిలీల పేరుతో రూ.50 కోట్లు అక్రమంగా లాగేసుకున్నది నిజం కాదా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వంలో విద్యా రంగానికి ఉజ్వల భవిష్యత్తు వచ్చిందని పేర్కొన్నారు.

# పోట్లూరులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం.

**లబ్ధిదారులకు అందజేసిన అధికారులు, నాయకులు.**



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 25:**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పోట్లూరు గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను స్థానిక మండల స్థాయి అధికారులు, నాయకులు అందజేశారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటీఎం కార్డు సైజులో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టగా, మండలంలోని పోట్లూరు గ్రామంలోని ఎస్టీ కాలనీలో ఈ స్మార్ట్ కార్డుల పంపిణీ పండుగ వాతావరణం లో ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్మార్ట్ కార్డులో ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు ఎప్పుడు, ఎక్కడ సరుకులు తీసుకున్నాడనే సమాచారం నేరుగా ప్రభుత్వానికి చేరుతుందని, దీనివల్ల పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందని అన్నారు. అంతేకాకుండా చౌకబియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, స్థానిక ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ విజయ్ భాస్కర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, పోట్లూరు గ్రామటీడీపీ పార్టీ అధ్యక్షులు పాపల్లపల్లి శ్రీనివాసరాజు, పాజర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు ఉమ్మడిపోలు హరిబాబు, మరియు ఎస్. టీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఎరువుల దుకాణాల్లో సామూహిక తనిఖీలు



**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 25 :**

శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ ఎరువుల దుకాణాల్లో సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు సామూహిక తనిఖీలు నిర్వహించారు. స్టాకు రికార్డులను పరిశీలించారు. ఎరువులు విక్రయించినప్పుడు రైతులకు రసీదులు ఇస్తున్నారో..! లేదో..! ఆరా తీశారు. ఎరువులను అదనంగా నిర్వహించినా, పక్కదారి పట్టించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి వ్యవసాయ అధికారి రమేష్ బాబు, డీఎస్పి నరసింహమూర్తి హెచ్చరించారు. వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు। తిరుపతి। చిత్తూరు

## జనం మెచ్చిన నేత...
## శాంతా రామ్ రావు పవార్



**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 25**

పట్టణంలోని ది స్కూల్ ఆవరణలో శాంతా రామ్ రావు కాంస్య విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన కుమార్తె డాక్టర్ అర్చన జె. పవార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అందరి అభిమాన రాజకీయ నాయకుడిగా, జనం మెచ్చిన నేతగా, అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఎందరికో రాజకీయ పాటవాలు నేర్పి, రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చూపిన వ్యక్తి అని అన్నారు. శాంతా రామ్ రావు పవార్ ఇప్పుడు మన మధ్య లేకపోయినా, వారి జ్ఞాపకాలు మాత్రం పదిలం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీవీఆర్ గ్రూపు డైరెక్టర్లు జనార్దన్ రావు జె. పవార్, ముకుంద రావు జె.పవార్, దయా రామ్ ఎం. పవార్, శివశంకర్ రావు వి. పవార్, పడోల్కర్ మహేశ్వర్ రావు, సదా రామ్ , సత్య నారాయణ, హెచ్ బాబు, దొర నాయుడు, టైలర్ రాము, నారాయణ, వేంకటేశ్వర రావు, ది స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో కూటమి నాయకులు...



**సీతారాంపురం పెన్ పవర్–ఆగస్ట్ 25**

సీతారాంపురం మండలంలో సోమవారం తొలి విడత లో భాగంగా 4719 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధం చేశారు తొలి విడతల భాగంగా సీతారాంపురం గ్రామపంచాయతీ లోని బెస్త కాలనీలో ఈరోజు స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం కూటమి నాయకుల సమక్షంలో మరియు అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు డీలర్ల సమక్షంలో ప్రతి ఇంటికి వెళ్లి స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు . ఎమ్మార్వో షేక్. హాజీవ మరియు ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి స్మార్ట్ రేషన్ కార్డులు తప్పక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు. సొసైటీ చైర్మన్ సోమాబోయిన రాజశేఖర్. ఏనుగుల సుబ్బరాయుడు మరియు తెలుగు యువత అధ్యక్షుడు పసుపులేటి వికాస్ బాబు. తోట ఏడుకొండలు. బండి రవి. మరియు జనసేన నాయకులు భోగినేని కాశీరత్తయ గాంధీ. నీలిరత్తయ్య. సచివాలయ సిబ్బంది మరియు రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు

## దాడికి పాల్పడిన ఐదు మంది నిందితులపై పోలీసుల బైండోవర్



**పలమనేరు,పెన్ పవర్,ఆగస్టు 25**

దాడికి పాల్పడిన ఐదు మంది నిందితులపై బైండోవర్ చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. 2024వ సంవత్సరం సెప్టెంబర్ 9వ తేదీ పలమనేరు టౌన్ మారెమ్మగుడివీధి సర్కిల్ నందున్న వినాయక మంటపం వద్ద బి.ఎస్.జగన్ అనే వ్యక్తిపై గొడవపడగా దానిపై అప్పట్లో పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం. 207–2024 యూ–సెక్షన్ 109,351(2) ఆర్/డబ్ల్యూ 3(5) బి.ఎన్. ఎస్ గా కేసు నమోదు చేసి,నిందితులను అరెస్ట్ చేసి జైలుకి పంపారు. పలమనేరు పట్టణానికి చెందిన ఈ ఐదుమంది రామకృష్ణ,చైతన్య, బాలాజీ,రాజు,సురేంద్ర బాబు లను ప్రస్తుతం వస్తున్న వినాయక చవితి పండగలో ఎటువంటి గొడవలు చేసుకోకూడదని, పోలీసులు పలమనేరు డీఎస్పీ డేగల ప్రభాకర్ వద్ద హాజరు పరచి, అనంతరం కౌన్సిలింగ్ చేసి,మండల తాహసీల్దార్ వద్ద బైండోవర్ చేశారు. ఈవిధంగా వినాయక మండపాల వద్ద, ఎవరైనా చట్టాన్ని, అత్రిక్రమించి గొడవలకు పాల్పడితే,అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయని,కావున వినాయక చవితి మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకొని, పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని డిఎస్పీ అన్నారు.ఇందులోఎస్ఐలు మహేశ్వర రెడ్డి,స్వర్ణతేజ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ కార్డు పేదల జీవితానికి సంజీవని

## ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే







**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 25**

రాష్ట్రవ్యాప్తంగా పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు జీవనాధారంగా నిలిచే రేషన్ కార్డు పేదల జీవితానికి సంజీవని వంటిదని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణం 6వ వార్డులోని కొనదిన్నె గిరిజన కాలనీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పలు ఇళ్లకు వెళ్లి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డు అనేది పేదల జీవనంలో ఒక కీలక ఆధారమని, ఈ కార్డు ద్వారా బియ్యం మాత్రమే కాకుండా, పెన్షన్లు, విద్యార్థులకు తల్లి వందనం, రైతు భరోసా, అన్నదాత సుఖీభవ, గృహ నిర్మాణ పథకాలు ప్రజలకు చేరుతున్నాయన్నారు. కాబట్టి ఇది నిజంగా పేదల జీవన సాఫల్యానికి ఒక సంజీవని అని అన్నారు. కావలి నియోజకవర్గం లో దాదాపు 87,000 పైచిలుకు రేషన్ కార్డులు ఈరోజు ఇంటింటికీ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు పుస్తకరూపంలో ఉన్న రేషన్ కార్డులు సులభంగా దెబ్బతింటుండటంతో, ఇప్పుడు ఆధునిక టెక్నాలజీతో స్మార్ట్ కార్డుల రూపంలో అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. కొత్తగా మంజూరైన కార్డుల ద్వారానే సెప్టెంబర్ నెల నుంచి బియ్యం, కిరాణా వస్తువులు, ఇతర సివిల్ సప్లైస్ సరఫరాలు అందించబడతాయని ఎమ్మెల్యే తెలిపారు. మార్కెట్లో 55-60 రూపాయలు కిలోగా లభించే సన్న బియ్యాన్ని రూపాయికే ప్రభుత్వం అందజేస్తోందని ఆయన తెలిపారు. దీంతో పేదవారి ఇంట్లో మూడు పూటలా అన్నం అందుబాటులో ఉంటుందని, ఇది నిజంగా పేదల పండుగ అని అన్నారు. ఎవరైనా రేషన్ కార్డు పొందకపోతే వారు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని, అదేవిధంగా ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ ద్వారా కూడా ఫిర్యాదు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. నిజంగా అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా కార్డు అందేలా చూసుకుంటామని, కావలిలో ఎవరూ కార్డు లేకుండా మిగలరని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లు నివాసయోగ్యంగా లేక పేదలు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కొత్త విధానంలో ఇళు కట్టిస్తుందని, మార్చి నాటికి అర్హులైన వారందరికీ గృహాలు కేటాయిస్తామన్నారు. కొత్త కాలనీలు ఏర్పాటు చేసి పిచుకల గూడుల్లా కాకుండా నివసించడానికి అనువుగా ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి పథకం మహిళలకే చంద్రబాబు అందిస్తున్నారని, సంజీవని లాంటి రేషన్ స్మార్ట్ కార్డులు అందిస్తున్న అభివృద్ధి ప్రధాత చంద్రబాబు నాయుడుకి కావలి ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, తహసీల్దార్ పి.శ్రావణ్ కుమార్, సిఎస్ డిటి విజయమ్మ, ఏఎస్వో రవి, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పోట్లూరి శ్రీనివాసులు, యేగూరి చంద్రశేఖర్, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఏసిఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి





**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 25**



బోగోలు మండలంలోని నాగులవరం పిఏసిఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం చెంచులక్ష్మీపురం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరై, ప్రమాణ స్వీకార సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగులవరం పిఏసిఎస్ నూతన అధ్యక్షుడిగా చిలకపాటి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లుగా లక్కాకుల మాధవరావు, వాయిల సుధా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయమే అసలైన సాయం అన్నారు. వ్యవసాయమే దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణం అని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పిఏసిఎస్ లు కీలకంగా నిలవాలని చెప్పారు. రైల్వే ట్రాక్ దాకా వ్యాపించిన వ్యవసాయ పొలాల నుంచి నేషనల్ హైవే దాకా వివిధ ప్రాంతాల ప్రతినిధులను ఎంపిక చేయడం వెనుక సంకల్పం ఉందన్నారు. చిలకపాటి వెంకటేశ్వర్లు తరచూ బోగోలులో ఉండటం వల్ల అనుసంధాన బాధ్యతలు సమర్థంగా నిర్వహించగలరని అన్నారు. మాధవరావు, సుధాకర్ నియామకాలు కూడా ప్రాంతీయ సమతుల్యత దృష్టిలో పెట్టుకొని తీసుకున్న నిర్ణయాలేనని తెలిపారు. డిఎం ఛానల్ అసంపూర్ణత రైతాంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, 1994లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ఇప్పటికీ పూర్తి కాకపోవడాన్ని పాలకుల నిర్లక్ష్యంగా అభివర్ణించారు. అక్టోబర్ నాటికి డిఆర్ ఛానల్ ద్వారా నీరు విడుదల చేయాలని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. కనిగిరి రిజర్వాయర్ నుంచి నీటి వనరులు తీసుకొచ్చేందుకు ప్రణాళిక సిద్ధమవుతున్నదని పేర్కొన్నారు. బోగోలు లో 824 ఎకరాల రైల్వే భూమిలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేసే పథకానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే ఢిల్లీకి ఫైల్ పంపినట్లు వెల్లడించారు. ఈ పార్క్ ద్వారా దాదాపు 10వేల ఉద్యోగాలు లభించే అవకాశముందని అన్నారు. వివిధ పోర్టుల (కృష్ణపట్నం, రామాయపట్నం) సమీపంలో ఉండటంతో ఈ పార్క్ వ్యాపారిక లాజిస్టిక్స్‌కు కేంద్రంగా మారనుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల విద్య కోసం కేంద్ర విద్యాలయం ఏర్పాటుకు ఇప్పటికే స్థల సర్వే పూర్తయిందని వెల్లడించారు. అంతేగాక, పిహెచ్సీని బోగోలు లో ఏర్పాటు చేయడానికి బొచ్చు కృష్ణకుమార్ స్వచ్ఛందంగా నిధులు ఇవ్వనున్నారని, భవనం కోసం ఇప్పటికే భూమిని కేటాయించి హ్యాండ్ ఓవర్ చేశామని తెలిపారు. రైతులు డూప్లికేట్ పెస్టిసైడ్స్ వాడకూడదని, సొసైటీల ద్వారా నేరుగా కంపెనీలతో ఒప్పందాలు చేసి రైతులకు అసలైన ఉత్పత్తులు తక్కువ ధరకు అందించనున్నట్లు తెలిపారు. యూరియాను బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతులు అవసరానికి మించి యూరియాను వాడడం వల్ల నైట్రోజన్ డోసు పెరిగి, పంట నాశనం అవుతోందని తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారానికి రూ. 42 లక్షల నిధులతో పథకం చేపట్టినట్లు తెలిపారు. గౌరవరం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇది విజయవంతమైతే ఇతర గ్రామాల్లోనూ అమలు చేస్తామన్నారు. నాకు ఈ మండలం మీదున్న అభిమానం వర్ణనాతీతం అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తన లక్ష్యం ప్రజాసేవ మాత్రమేనని స్పష్టం చేశారు. నాయకుడిగా కాదు, సేవకుడిగా ప్రజల అండగా ఉండాలని తన తుదిసంకల్పంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు బీద గిరిధర్ కండ్లగుంట మధుబాబు నాయుడు మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సుదీర్ కోదూరు వెంకటేశ్వర్ రెడ్డి గోచిపోతల సంజయ్ టిడిపి మహిళా నాయకురాలు మల్లీ అరుణ సుభాని స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఓ బి సి సమావేశమునకు హాజరైన తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు







**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 25 :**

రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు సొంటి నాగరాజు అధ్యక్షతన తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో విజయవాడ నందు గల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నేడు జరిగినటువంటి రాష్ట్రస్థాయి ఓ బి సి సమావేశమునకు హాజరైన తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు. రాష్ట్ర అధ్యక్షులు సొంటి నాగరాజు గారు మాట్లాడుతూ ఓబీసీలందరూ ఏకమై కలిసికట్టుగా రాజ్యాధికారం వైపు అడుగు వేయాలని, ఓబీసీల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు, డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీ వేనని బీసీల రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్ పార్టీ కి మాత్రమే చిత్తశుద్ధి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బల్ల హరి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, బాలరాజు రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు సీతారాం, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఫయాజ్, జిల్లా అధికార ప్రతినిధి పర్వతాల శ్రీను గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బాబు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, తడ మండలం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, హరి, రవి, వినోద్, ఇళయరాజా, మురళి, మనీ, రాజిక్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని నిరివర్యం చేయడమే ధ్యేయంగా పెట్టుకున్న ఎంపీడీవో...

**ఎమ్మెల్యే కు మాకు మధ్య గొడవలు పెట్టి సైందవ్య పాత్ర పోషిస్తు అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎంపీడీవో.. జీలపాటూరు సర్పంచ్ కందమూడి శివకుమార్..**

**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 25**

గ్రామాలను అభివృద్ధి చేసుకోండి దీనికోసం రాష్ట్రంలో ఒకే రోజు గ్రామ సభలు జరిపి అభివృద్ధి పనులను తీర్మానం చేసి పంపండి అని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పెళ్లకూరు మండలం జీలపాటూరు లో 2024 అక్టోబర్ రెండో తేదీన గ్రామ సభ జరిపి ఓ సర్పంచ్ గా గ్రామంలో పాడు పడినటువంటి వీధిని ప్రజల అభీష్టానం మేరకు అభివృద్ధి చేయడానికి గ్రామ సభలో తీర్మానం చేసి గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ ను కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తరువాత వెను వెంటనే కలెక్టర్ ఆఫీసు నుండి బయటకు రావడంతో పిడి డ్వామ ఆఫీసర్ కలవమని మాకు సమాచారం రావడం తో మేము పీడీ డ్వామ ఆఫీసర్ ను కలిసాము వారు మా అర్జీని తీసుకొని ఇది అవసరమైనటువంటి పని 410 మీటర్ల పొడవు గల రోడ్డు దీనికి 17 లక్షలు నిధులు కేటాయించమని ఎస్టిమేషన్ తయారు చేయమని పెళ్లకూరు ఎంపీడీవో కి సూచించడం జరిగింది. అయితే ఎంపీడీవో మండలంలో నిధులు లేవు కాబట్టి మేము ఆ పనికి నిధులు కేటాయించలేమని పరిశీలించకుండానే ఉద్దేశ పూర్వకంగా తోసి పుచ్చడం జరిగింది. ఈమె రక్తంలో కాంగ్రెస్ తరువాత వైఎస్ఆర్సిపి భావజాలం కలిగి వారికి అంట కాగి గతంలో 2006లో ఓ ఎంపీటీసీ ఎన్నికలో ఆ పార్టీకి మేలు చేయడం కోసం అర్థరాత్రి పూటే వారికి ముందుగానే సూచించి నామినేషన్ పత్రాలను ఎత్తుకు పొమ్మని పురమాయించిన ఘనపాటి చరిత్ర ఈమెకు ఉంది. ఇలాంటివి గతంలో పునబాక ఎంపిటిసి ఎన్నికలు జీలపాటూరు





పంచాయతీ ఎన్నికలు మరో గ్రామం పంచాయతీ ఎన్నికల్లోను అక్రమంగా కుట్రపూరితంగా వ్యవహరించిన సంఘటనలు చేసిన సందర్భాలు మండల ప్రజానీకానికి కూడా తెలిసిన విషయమే అభివృద్ధి పనులు అడుగుతుంటే చేయకపోగా అబద్దాలు చెప్పడం తప్పుదోవ పట్టించడం మా మధ్యనే చిచ్చుపెట్టే సైంధవ్య పాత్రను పోషిస్తుంది. మేము ఆనాడు అధికార పార్టీ నాయకుల ఆగడాలను ఎదుర్కొని మేము మా పార్టీ ఎమ్మెల్యేను గెలిపించుకున్నాం. అలాంటి ఎమ్మెల్యే మాకు పని చేయకుండా పోతారా.. ఎమ్మెల్యే చేయలేదు అని చెప్పామా.. ఆమె దగ్గర చేయించుకోవలసిన పనులు ఏమైనా ఉంటే మేము సొంత మనుషుల్లాగా వెళ్లి అభివృద్ధి పనులు చేయించుకో గలము. ఈమె సిపారస్తూ మాకు అక్కర లేదు. ఈమె బాధ్యత కలిగిన ఓ అధికారిగా పాటించవలసిన అవసరం ఉందా లేదా..? నిధులు కేటాయించమని చెప్పినా ఉన్నత స్థాయి అధికారికి రద్దు చేయమని చెప్పే అధికారం ఉంటుంది. కానీ ఇవ్వను అని చెప్పే అధికారం ఈమెకు ఎక్కడ ఉంటుంది. అని వారు ప్రశ్నించారు. కేవలం మండలంలో తెలుగుదేశం పార్టీని నిర్వీర్యం చేయడానికే ఈమె కంకణం కట్టుకున్నట్టుగా కనబడుతుంది. అయితే ఇలాంటి వారి వల్ల ఎన్ని చేసినా తెలుగుదేశం పార్టీని రక్షించుకోవడంతోపాటు అభివృద్ధి పనులు చేసుకునే విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా ఎంతవరకైనా ముందుకు వెళ్లడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఈమె చేస్తున్నటువంటి అవినీతి పనులను పై అధికారుల దృష్టికి తీసుకుపోతాం వాళ్లు కూడా విచారణ జరిపించి చర్యలు తీసుకునే వరకు వదిలి పెట్టపోమని తెలుగుదేశం నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురలీకృష్ణ రెడ్డి, దేవా రెడ్డి నాగేందర్ రెడ్డి, జీలపాటూరు సర్పంచ్ కందమూడి శివకుమార్, చైతన్య కృష్ణారెడ్డి,రాకేష్ రెడ్డి, లోకేష్ నాయుడు, మునేష్, శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 29 నుండి 31వ తేదీ వరకు శ్రీ అగస్తీశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు



**తిరుపతి, పెన్ పవర్/ఆగస్టు 25**

నారాయణవనంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామివారి ఆలయంలో ఆగస్టు 29 నుండి 31వ తేదీల్లో పవిత్రోత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. ఇందుకోసం ఆగస్టు 29వ తేదీ సాయంత్రం విష్వక్సేశ్వర స్వామివారి పూజ, యాగశాల పూజ, అంకురార్పణ నిర్వహిస్తారు. ఇందులోభాగంగా ఆగస్టు 30న ఉదయం యాగశాల పూజ, పూర్ణాహుతి, సాయంత్రం యాగశాలలో పవిత్రోత్సవాలకు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదేవిధంగా ఆగస్టు 31న ఉదయం పూర్ణాహుతి, పట్టుపవిత్రాల సమర్పణ నిర్వహిస్తారు. **ఆలయ ప్రాశస్త్యం :**ఆలయ చరిత్రను పరిశీలిస్తే నారాయణవనం ప్రాంతాన్ని పరిపాలించిన శ్రీ పద్మావతీదేవి తండ్రి అయిన శ్రీ ఆకాశ మహారాజు పితామహులు ఈ ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ శ్రీ అగస్తీశ్వరస్వామివారు స్వయంభువుగా వెలిశారు. స్వామివారి లింగాకారానికి పీఠభాగం అనగా పానవట్టాన్ని అమర్చి వేద ఆగమశాస్త్ర ప్రకారం శ్రీ అగస్త్య మహర్షులవారు ప్రతిష్ఠ చేసి పూజించినందువల్ల స్వామివారికి అగస్తీశ్వరస్వామి అని పేరు వచ్చింది. శ్రీ పరాశరేశ్వరస్వామివారి ఆలయంలో నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ పరాశరేశ్వరస్వామి వారి ఆలయంలో సెప్టెంబరు 4 నుండి 6వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఇందులోభాగంగా సెప్టెంబరు 4న సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తారు. సెప్టెంబరు 5న యాగశాలలో పవిత్రమాలలకు పూజలు, రక్షాబంధనం నిర్వహిస్తారు. అదేవిధంగా సెప్టెంబరు 6న ఉదయం మహా పూర్ణాహుతి, యాగశాలపూజ, పట్టుపవిత్రాలను స్వామి, అమ్మవార్లు, పరివార దేవతలకు సమర్పిస్తారు.

## అక్కుర్తి గ్రామంలో జీలగ విత్తనాల పంపిణీ



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 25 :**

శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామంలోని రైతులకు సోమవారం జీలగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తల్లి బొజ్జల బృందమ్మ, ఎం ఆర్ ఓ జనార్ధన్ రాజు, టీడీపీ నాయకులు చెంచయ్య నాయుడు పాల్గొన్నారు. అనంతరం వారు రైతులకు విత్తనాల బ్యాగును అందజేసి, ప్రభుత్వం 50% రాయితీతో విత్తనాలు పంపిణీ చేస్తుందని తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వరున్ని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు జడ్జి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 25**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి కర్ణాటక హైకోర్టు జస్టిస్ సీ ఎం జోషి కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు కల్పించారు. అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మోహన్, పర్యవేక్షకులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 25**

సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని కోళ్ల మిట్టలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి తో కలసి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తిరువూరు సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్,పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలి

**ఆర్డీఓ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**





**కావలి పెన్ పవర్ ఆర్సీ ఇంచార్జ్ ఆగస్టు 25**

కావలి పట్టణంలో ప్రభుత్వ స్థలాలలో నివాసముంటున్న పేదలకు ప్రభుత్వ జీవో 30 ప్రకారం పట్టాలు ఇవ్వాలని ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు మాట్లాడుతూ కావలి పట్టణంలో అనేక ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలలో వందలాది కుటుంబాల పేదలు నివాసాలు ఉంటున్నారని వీరందరూ 30 నుండి 35 సంవత్సరాలు గా నివాసాలు ఉంటున్నారని మీరు నివాసం ఉంటున్న కొన్ని ప్రాంతాలలో సక్రమంగా వసతులు లేవని త్రాగునీటికి కూడా ఇబ్బందులు పడుతున్నారని నడిచేందుకు రోడ్లు కూడా లేవని అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పేదల సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 30 ప్రకారం నివాసం ఉంటున్న ప్రాంతాలలోనే పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఇళ్ల స్థలాలు లేకుండా బాడుగ ఇళ్ళలో ఉండి ఇబ్బందులు పడుతున్న పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పేదలు ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న ఆ స్థలానికి పట్టాలు ఇవ్వాలని అడుగుతుంటే ఇవ్వకుండా పరిశ్రమలకు మాత్రం వేల ఎకరాలను ప్రభుత్వ కట్టబెడుతున్నదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను ఇచ్చిందని ఆ హామీలను ఇంకా చాలా అమలు చేయాల్సి ఉన్నదని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదలకు ఇళ్ల పట్టాలు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అలా ఇవ్వని పక్షంలో దశల వారి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలు చేసే పోరాటాలకు సిపిఎం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సమస్యలు పరిష్కారం కొరకు ప్రజలు ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఆగిపోయి ఉన్న జగనన్న ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి అర్హులైన వారందరికీ ఇళ్లు ఇవ్వాలని టీడ్కో అపార్ట్మెంట్ ఇళ్ళు కూడా ఇంకా కొంతమంది కి ఇవ్వాల్సింది ఉందని అక్కడి వసతులు కూడా సక్రమంగా లేక నివాసముంటున్న వారు ఇబ్బందులు పడుతున్నారని సమస్యలను పరిష్కరించాలని బుడంగుంట గిరిజన సంగం పేదలకు మునిసిపాలిటీ నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై. కృష్ణమోహన్, బి కృష్ణయ్య, మేడ వెంకటేశ్వర్లు, జి మధుసూదన్ రావు సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ వెంకయ్య, నాయకులు ఎం రమణయ్య యాక్సిరి లక్ష్మయ్య మహిళా నాయకులు ఎం శైలజ, చేవూరు సుశీల, ఎస్.కె షాభిరా తో పాటు వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను వాడండి

**- పర్యావరణను పరిరక్షించండి.**

**- జే వి వి అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు**

**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 25**



వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది గణపతి నవ రాత్రులను అత్యంత వైభవంగా జరుపుకునే ప్రజలు వీధి వీధిన కూడళ్ళలో అతి భారీ వినాయక విగ్రహాలను, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర హానికర రసాయనాలు కలిపిన విగ్రహాలను పోటాపోటీగా ఏర్పాటు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ వేడుకలను 5 నుండి 9 రోజులు దాకా కమిటీలుగా ఏర్పడి కోలాహాలంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ విగ్రహాలు హాని కలిగించే వివిధ రసాయనాలతో తయారు చేయడం వలన, మనం పీల్చే ప్రాణవాయువు ఆక్సిజన్ ను కలుషితం చేసే ప్రమాదం ఉందని తెలియజేశారు. విగ్రహాలు తాకినప్పుడు, నిమజ్జనం చేసేటప్పుడు నదులు బావులు, చెరువులు, చివరకు సముద్రం విషతుల్యం అవుతుందని అన్నారు. భక్తి కన్న ప్రాణం మిన్న, కావున ప్రాణం మీదకు తెచ్చుకునే పద్ధతులను మానివేయాలని, పర్యావరణను పరిరక్షించే విధంగా మట్టి వినాయక ప్రతిమలను వాడవల్సిందిగా తెలియజేశారు. అదే విధంగా పూజా సామాగ్రికి ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వాడవద్దని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లలో వేడి వేడి ప్రసాదాలను వెయ్యవద్దని తెలిపారు. ఈ వేడుకల్లో టపాకాయలు, ఔట్లను ఇష్టారాజ్యంగా వాడి శబ్ద కాలుష్యాన్ని కలిగించవద్దని అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.కార్యక్రమాలలో సినీ రికార్డింగ్ డాన్స్ లు, అశ్లీల డాన్సులు లేకుండా ఉత్సవ కమిటీలు చూడాలన్నారు.

# ధాతృత్వ తల్లి.., శ్రీ"బొజ్జల బృందమ్మ" చే క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డు పంపిణీ"

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 25**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ "నారా చంద్రబాబునాయుడు" మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ "నాదెండ్ల మనోహర్" ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు "బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి" సూచనల మేరకు శ్రీకాళహస్తి పట్టణంలోని గాంధీ వీధి నందు గల 11 వ నెంబరు గల రేషన్ దుకాణం నందు నూతనముగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డును శ్రీకాళహస్తి శాసనసభ్యులు తల్లి "బొజ్జల బృందమ్మ" శ్రీకాళహస్తి ఆర్డీవో శ్రీ "భాను ప్రకాష్ రెడ్డి" ,శ్రీకాళహస్తి తహసిల్దార్ మరియు పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ చేతుల మీదుగా అరత కలిగిన రేషన్ కార్డు దారులకు ఈ స్మార్ట్ రేషన్ కార్డును అందించడం జరిగినది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్డును ఉపయోగించి రాష్ట్రంలో ఎక్కడైనా నిత్యవసర వస్తువులు తీసుకోవచ్చునని ఈ కార్డును చూపించి ఉచిత బస్సు ప్రయాణం చేయుచునని దీని ద్వారా మీ సరుకులు మీరే తీసుకుని వెసులుబాటు ఉంటుందని కొంతమందికి ఫింగర్ ప్రింట్ పడకుండా ఇబ్బంది అయ్యే వారికి ఈ కార్డు చాలా ఉపయోగపడుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టి, వీఆర్ ఓ, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠ రమేష్, రేషన్ డీలర్ వివేక్ గౌడ్, వాకచర్ల గురప్ప శెట్టి, డివి నారాయణ, కిట్టు, మల్లీశ్వరమ్మ, సుమతి,కోరా రాకేష్, మస్తాన్, ఎం పీ సీను, బాబు నాయుడు, సురేష్, బద్రి, కిషోర్,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



